01ATP01F.qxd:01ATP01F.qxd 02/06/26 11:17 PM Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 02 జూన్ 2026 పేజీలు : 04


## ఎంఈఓలు, ఎంపీడీఓలు, బీసీ వెల్ఫేర్ అధికారులతో మంత్రి సవిత సమీక్ష



అధికారులతో మంత్రి సవిత సమీక్ష సమావేశం

**పెనుకొండ జూన్ 1 ప్రభాతవార్త**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధి లక్ష్యాలు, ప్రజలకు అందించే సేవల పై మంత్రి తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవోలు, ఎంఈఓ లో బీసీ వెల్ఫేర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి పెనుకొండ నియోజకవర్గంలోని ఎంఈఓలతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, పరిశుభ్రత నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ విద్యా కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యేలా చూడాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఐదు మండలాల ఎంపీడీఓలతో సమీక్ష చేశారు, ఉపాధి హామీ పథకం పనులు నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ సభల ద్వారా ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. పారిశుద్ధం, తాగునీరు, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని బీసీ హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో సమీక్ష నిర్వహించి, హాస్టళ్లలో టాయిలెట్లు మరియు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థినీ, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే వచ్చే పరీక్షల ఫలితాలపై ప్రారంభం నుంచే ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమయానికి పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే ప్రభుత్వ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆలూరులో 129 నేరేడు చెట్లు నరికివేత

- వైసిపి నాయకుడు రామచంద్రారెడ్డి తోటలో చెట్లను నరికిన దుండగులు



నేరేడు చెట్టును నరికివేసిన దృశ్యం



నేలకొరిగిన నేరేడు మొక్కలు

**తాడిపత్రిఅర్బన్, జూన్ 1 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలం ఆలూరు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు ఆలూరు రామచంద్రారెడ్డి తోటలోని 129 నేరేడు చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నరికివేశారు.

ఆలూరు రామచంద్రారెడ్డి దాదాపు 3 ఎకరాల్లో నేరేడు పంట సాగుచేస్తున్నారు. దాదాపు సంవత్సరం వయసులోపు వున్న 129 చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నరికివేశారు. విషయం తెలుసుకున్న తాడిపత్రిరూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని నరికివేసిన నేరేడు చెట్లను పరిశీలించారు. గుర్తుతెలియని వ్యక్తులు చెట్లను నరికివేసినట్లు బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## పేదల సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- దేశంలోనే పేదలకు అత్యధిక పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ
- ప్రభుత్వ ఉద్యోగుల కంటే ముందుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాజీ మంత్రి పల్లె కూటమి నాయకులు

**కొత్తచెరువు, జూన్ 1: ప్రభాతవార్త.**

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ ఉద్యోగుల కంటే ముందుగానే ప్రతి నెల 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకే చేరవేస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండల కేంద్రంలో సోమవారం ఎస్సీ కాలనీ , కొండ కింద స్కూల్ దగ్గర, అనంతరం కొత్తచెరువు అమ్మ గుడి వద్ద ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కి ముందుగా ఎస్సీ కాలనీ వాసులు బాణసంచా కాలుస్తూ డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలుకారుఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే అత్యధిక మొత్తంలో సామాజిక భద్రతా పెన్షన్లు అందిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. పేదల సంక్షేమం, అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి భారీ పరిశ్రమలు గేమ్ ఛేంజర్గా మారనున్నాయని తెలిపారు. రూ.1.51 లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు జరుగుతున్నాయని, వీటి ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కూడా ఈ పరిశ్రమలు దోహదపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు శ్రీనివాసులు రామకృష్ణ మాజీ ఎంపీపీ సాలెక్కగారి వాణి శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, సింగిల్ విండో ,సొసైటీ అధ్యక్షులు హరిప్రసాద్, నాగేంద్ర ప్రసాద్, ఐ టిడిపి అసెంబ్లీ సెక్రటరీ తలారి సురేష్ బూత్ కన్వీనర్ మహేష్ సాయి ప్రకాష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కిలారి శ్రీనాథ్, బండ్లపల్లి రాజు , రామకృష్ణ,పీవీ రమేష్ ,జెసిబి శ్రీనాథ్ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఆలయాల స్థిరాస్తులపై ఆదాయం పెంచి అభివృద్ధి చేయడమే లక్ష్యం..!



గవిమఠంలో రికార్డులు పరిశీలిస్తున్న దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమిషనర్ కె.రామచంద్రమోహాన్

-ఏఐ ద్వారా క్యూలైన్ల నిర్వహణ, ఉత్సవాల సమయంలో రద్దీ నివారణకు చర్యలు

-రాష్ట్రంలో 3.5 లక్షల ఎకరాల దేవాలయాల భూమి రికార్డుల ప్యూరిఫికేషన్

- కర్నాటక, తెలంగాణలోని గవిమఠం భూములు, ఆస్తుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

- గవిమఠం సందర్శనలో కమిషనర్ కె.రామచంద్రమోహాన్

**ఉరవకొండ, జూన్ 1 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల స్థిరాస్తుల ద్వారా ఆదాయం పెంచి అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని దేవాదాయ ధర్మాదాయశాఖ రాష్ట్ర కమీషనర్ కె.రామచంద్రమోహన్ అన్నారు. సోమవారం ఆయన ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కమీషనర్ కె.రామచంద్రమోహన్ విలేఖరులతో మాట్లాడుతూ దేవాలయాల భూముల పరిరక్షణకు ల్యాండ్ రికార్డుల అప్‌డేషన్‌తోపాటు ప్యూరిఫికేషన్ చురుగ్గా సాగుతోందని రాష్ట్రంలోని వివిధ ఆలయాల పరిధిలోని 3.5 లక్షల ఎకరాల భూమి ఉండగా వాటి రికార్డుల ప్యూరిఫికేషన్ ఇప్పటి వరకు 95శాతం పూర్తి అయిందన్నారు. మరో పక్షం, 20 రోజుల్లో ప్యూరిఫికేషన్ 100శాతం పూర్తి చేస్తామన్నారు. ఆపై ఆలయాల భూములు రెవిన్యూ ఆన్‌లైన్ రికార్డుల్లో ఉన్నాయో లేదో సరిచూసుకొని ఆన్‌లైన్‌లో లేని భూములను ఆన్‌లైన్‌లో చేర్చేలా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం ప్రతినెలా సమీక్షలు, వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించి తమ అధికారులకు సూచనలు ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన ఆలయాల్లో భక్తులు దర్శనాలను సంతృప్తికరంగా, సౌకర్యవంతంగా చేసుకోవడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారని ఆదిశగా చర్యలు తీసుకొంటున్నామన్నారు. ప్రధాన ఆలయాల్లో పారిశుద్ధ్యం, మంచినీరు. మరుగుదొడ్లు, వసతి, క్యూలైన్ల మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించడం జరిగిందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో తరహాలో ఇతర ప్రధాన ఆలయాల్లోనూ మన మిత్ర యాప్ ద్వారా దర్శనాలకు ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ సౌకర్యం అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ఇందులో ఇప్పటికే అందుబాటులో ఉంచిన ఆలయాల్లో దర్శనాలకు ప్రతిరోజూ 60వేల మంది బుకింగ్‌లు చేసుకొంటున్నారన్నారు. త్వరలోనే ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత క్యూలైన్లు, క్రౌడ్ మేనేజ్‌మెంట్‌ను అందుబాటులోకి తెస్తున్నామని తద్వారా రద్దీ, బ్రహ్మోత్సవాల సమయంలో తొక్కిసలాటలను నియంత్రించవచ్చన్నారు.

### గవిమఠం భూములు, ఆస్తుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి:

ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠంకు సంబంధించిన భూములు, ఆస్తుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని దేవాదాయ ధర్మాదాయశాఖ రాష్ట్ర కమీషనర్ కె.రామచంద్రమోహన్ తెలిపారు. గవిమఠానికి చెందిన కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల్లోని భూములు, ఇతరత్రా ఆస్తులకు సంబంధించి సమగ్ర వివరాలతో నివేదిక అందించాలని ఇదివరకే సహాయ కమీషనర్‌ను ఆదేశించామన్నారు. వాటిని పరిరక్షిస్తూనే తద్వారా ఆదాయం పెంచుకోవడానికి చర్యలు తీసుకుంటామన్నారు. గవిమఠం భూములను గాలిమరల సంస్థలకు లీజుకు ఇచ్చి తద్వారా వచ్చే ఆదాయంతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించామన్నారు. అనంతపురం-బళ్లారి 42వ న ంబర్ జాతీయ రహదారి పక్కన రాములమ్మ గుడి పరిసరాల్లోగల గవిమఠం భూమిలో షాపింగ్ కాంప్లెక్స్, మఠానికి పక్కనగల భూమిలో మార్కెట్ ఏర్పాటుకు సమగ్ర వివరాలతో ప్రతిపాదనలను 10 రోజుల్లోగా పంపాలని సహాయ కమీషనర్‌ను ఈ సందర్భంగా కమీషనర్ ఆదేశించారు.



గవిమఠంలో పర్యటిస్తున్న కమిషనర్ కె.రామచంద్రమోహాన్

### గవి సిద్దేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు:

గవిమఠం సందర్శన సందర్భంగా దేవాదాయ ధర్మాదాయశాఖ రాష్ట్ర కమీషనర్ కె.రామచంద్రమోహన్ కుటుంబ సభ్యులతో కలిసి గవి సిద్దేశ్వర స్వామిను దర్శించుకున్నారు. ఆయన మఠానికి చేరుకోగానే మఠం సహాయ కమీషనర్, మేనేజర్ గంజి మల్లికార్జున ప్రసాద్ సిబ్బందితో కలిసి ఘన స్వాగతం పలికారు. కమీషనర్ అన్నదాన సత్రం, మైసూర్ మహారాజా ప్యాలెస్, సత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మఠం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వివిధ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. కర్నాటకలోని మఠం భూములు, ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయని వాటిని పరిరక్షించాలని తాను కూడా ఈ విషయంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ కె.రామచంద్రమోహన్, కుటుంబ సభ్యులను శాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కర్నూల్ డిప్యూటీ కమీషనర్ ఎం.రామాంజినేయులు, సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ మఠం సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యసభ సీట్ల కోసం సీమ నేతల్లో ఆశలు



శ్రీనివాసరెడ్డి



గుండుమల తిప్పేస్వామి



ప్రభాకర్ చౌదరి

- రాయలసీమ నుంచి ఒకరికైనా రాజ్య సభ సీటు దక్కేనా..?
- ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి గుండుమల తిప్పేస్వామి, ప్రభాకర్ చౌదరి ఆశలు
- కడప జిల్లా నుంచి రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి రేస్‌లో..

**అనంతపురం, జూన్ 1 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఖాళీపడే నాలుగు రాజ్యసభ సీట్లకు పలువురు అభ్యర్థుల నుంచి తెలుగుదేశం పార్టీలో డిమాండ్ ఎక్కువగా ఉంది. టిడిపీ సీనియర్ నాయకులు దతంలో టికెట్లు దక్కని నేతలు, పారిశ్రామిక వేత్తలు ఎవరు దారిలో వారు ప్రయత్నిస్తున్నారు. ప్రధానంగా ఈ దఫా కొత్త వారికి అవకాశం ఇవ్వకుండా పార్టీ కోసం పని చేసిన సీని యర్లకు రాజ్యసభ సీట్లు ఇవ్వాలన్న ఆలోచనలో పార్టీ అధిష్టాన వర్గం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో టిడిపి అధిష్టాన వర్గం త్వరలో ప్రకటించే నాలుగు రాజ్య సభ స్థానాల అభ్యర్థుల్లో ఒక్కరికైనా రాయలసీమ ప్రాంత నాయకులకు దక్కుతుందా లేదా అన్నది టిడిపి వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాజ్య సభ స్థానం కోసం ప్రస్తుతం రాయలసీమ నుంచి రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి (కడప), గుండుమల తిప్పేస్వామి (మడకశిర), వైకుంఠం ప్రభాకర్ చౌదరి (అనంతపురం అర్బన్) ఆశావహుల్లో ప్రముఖంగా ఉన్నారు. వీరిలో కొందరు పార్టీ ముఖ్య నేతలను కలిసి తాము పార్టీకి చేసిన సేవలను గుర్తించి రాజ్యసభ స్థానం ఇవ్వాలని అడిగి పార్టీ అధినేతలపై ఆశలు పెట్టుకున్నవారు ఉన్నారు. కొందరు తమను తమ పార్టీ గుర్తించడం లేదని నిరాశ వ్యక్తం చేసి, పార్టీ అధినేత దృష్టికి గతంలో తాము చేసిన సేవలను తీసుకెళ్లిన వారు ఉన్నారు. త్వరలో టిడిపి జాతీయ అధ్యక్షులు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, నాలుగు రాజ్య సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉండటంతో పలువురు సీమ నాయకులు పార్టీ అధిష్టాన వర్గంపై గంపెడు ఆశతో ఉన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పార్టీలో కీలకంగా పని చేసి ఎలాంటి గుర్తింపు దక్కని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ప్రస్తుతం రాజ్యసభ సీటును ఆశిస్తున్నారు. మడకశిర ప్రాంతా నికి చెందిన గుండుమల తిప్పేస్వామి గతంలో జిల్లా పరిషత్ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా తదితర పదవుల్లో ఉండి, మడకశిర ప్రాంతంలో టిడిపి బలోపేతం కోసం గట్టి ప్రయత్నం చేశారు. గతంలో హిందూపురం ఎంపి టికెట్టు కూడా ఆశించారు. గత శాసనసభ ఎన్నికల్లో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు విజ యం కోసం గుండుమల తిప్పేస్వామి తనదైన శైలిలో ప్రయ త్నం చేసి తక్కువ సమయంలోనే గట్టి ప్రచారం చేసి మడకశిర కూడా టిడిపి ఖాతాలో వచ్చే విధంగా చేశారు. చంద్రబాబు నాయుడు అరెస్టు సమయంలో కూడా వైసిపి ప్రభుత్వ చర్యల ను గతంలో ఎండగడుతూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పరిస్థితుల్లో పార్టీకి చేసిన సేవలకు గుర్తిం పుగా రాజ్య సభ సీటు ఇవ్వాలని మడకశిర ప్రాంతానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆశిస్తున్నారు. అదే విధంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్‌గా, కర్నూలే జిల్లా టిడిపి పరిశీలకులుగా పని చేసి వైకుంఠం ప్రభాకర్ చౌదరి కూడా రాజ్య సభ సీటును ఆశిస్తున్నారు. అనంతపునరం మున్సిపల్ చైర్మన్‌గా పని చేసిన సమయంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారు. గత ఎన్నికల్లో అనంతపురం అర్బన్ సీటును ప్రభాకర్ చౌదరికి ఇవ్వకుండా ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు పార్టీ అధిష్టానం కేటాయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మధ్య అంతర్గత విబేదాలు తారా స్థాయికి చేరాయి. ఇటీవల ప్రభాకర్ చౌదరి విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి వచ్చే ఎన్నికల్లో నేను ఎమ్మెల్యే టికెట్టు అడగనని సామాన్య కార్యకర్తగానే ఉంటానని బహిరంగంగా ప్రభాకర్ చౌదరి ప్రకటించారు. ప్రస్తుతం ప్రభాకర్ చౌదరి తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు, పార్టీ నుంచి బయటికెళ్తారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం రాజ్యసభ స్థానాలకు పార్టీ అధిష్టాన వర్గం అభ్యర్థులను ప్రకటించే సమయంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి అసంతృప్తి చర్యలు చర్చనీయాంశంగా మారింది. రాజ్యసభ సీటుకు ప్రభాకర్‌చౌదరి పేరును పరిశీలించాలని ఆయన మద్దతు దారులు పార్టీ అధిష్టాన వర్గాన్ని కోరుతున్నారు. ఇదే సమయంలో ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి జోనల్ ఇన్‌చార్జ్ ఇటీవల రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి (కడప)ని పార్టీ అధిష్టాన వర్గం నియమించింది. ఇటీవల శ్రీనివాసరెడ్డి, అనంతపురం నుంచి టిడిపి కార్యాలయంలో ముఖ్య నేతలతో సమావేశం అయ్యారు. కడప జిల్లాకు చెందిన రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి వైసిపి హయాంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పార్టీ కష్ట కాలంలో కూడా కడప జిల్లా కేంద్రంగా తనదైన శైలిలో శ్రీనివాసరెడ్డి గట్టి పోరాటాలు చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా ప్రస్తుతం రాజ్యసభ సీటును తనకు కేటాయించాలని పార్టీ అధినేత చంద్రబాబునాయుడును ఇటీవల ప్రత్యేకంగా కలిసి విన్నవించుకున్నట్లు తెలియవచ్చింది. ఈ విధంగా రాష్ట్రంలో ఖాళీపడే నాలుగు రాజ్య సభ స్థానాల కోసం రాజయలసీమ నుంచి కూడా పలువురు నేతలు ఆశిస్తుండటం విశేషం. ఈ ముగ్గురు నాయకులతోపాటు మరికొంత మంది కూడా రాజ్య సభ సీటును ఆశిస్తున్నప్పటికీ, ఆశిస్తున్న వారిలో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ అధిష్టాన వర్గం ఏ విధంగా స్పందిస్తుంది, రాయలసీమ వారికి ఒక్కరికైనా రాజ్య సభ సీటును ఇస్తుందా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

## ప్రజా సంక్షేమమే మా మంత్రం...విధ్వంసమే వైసీపీ నైజం



నిర్మాణం పూర్తయిన రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి



భూమి పూజ కార్యక్రమాన్ని చేపడుతున్న మంత్రి సవిత

- గౌనివారిపల్లి పంచాయతీలో కొత్త రోడ్లకు మహార్దశ
- నిమ్మల శ్రీధర్ నిర్మించిన రూ.14 లక్షల రోడ్డుకు రిబ్బన్ కటింగ్.. మరో నాలుగు లక్షల రోడ్డు నిర్మాణానికి భూమి పూజ
- కియా, ఏరోస్పేస్, నాసన్, బెల్ రాకతో...జిల్లా రూపు రేకలు మారిపోయాయ్
- పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న...మంత్రి సవిత
- మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో కార్యక్రమాలు
- హాజరైన హస్తకళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్

**గోరంట్ల, జూన్ 1 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తోందని, విధ్వంసక రాజకీయాలే వైసీపీ నైజమని రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత విమర్శించారు. గోరంట్ల మండలం గౌనివారిపల్లి పంచాయతీలో సోమవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితతో పాటు మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, హస్తకళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, జిల్లా కార్యదర్శి నరేష్, కాంట్రాక్టర్ నిమ్మల శ్రీధర్, తెలుగు యువత మండల అధ్యక్షులు, స్థానిక నేతలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, సింగిల్ విండో అధ్యక్షులు రవి మోహన్, మాజీ సర్పంచు ఉత్తమరెడ్డి, నాగభూషణ్, పసుపులేటి శ్రీనివాసులు, రోహిత్, కోరేవాండ్లపల్లి రామచంద్ర, కమ్మలవాండ్లపల్లి నాగేంద్ర, రంగప్పలతో పాటు మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, గోపాల్‌రెడ్డి, పాయాల రమణ, నాగేనాయక్, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, జయరాం, ఎస్‌సి ఎస్‌టి మానిటరింగ్ కమిటీ జిల్లా మెంబర్ దేవరకొండ ఉమాశంకర్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్‌కుమార్, తహశీల్దార్ మధునాయక్, ఎంపిడిఒ కమలాబాయి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరలో కొత్త పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, బాధ్యతతో ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో 14 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అలాగే 4 లక్షల వ్యయంతో నిర్మించనున్న మరో సీసీ రోడ్డుకు భూమిపూజ నిర్వహించారు. గౌనివారిపల్లి పంచాయతీలో ఇప్పటికే 78 లక్షల వ్యయంతో రెండు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణాన్ని పూర్తి చేశామని తెలిపారు. త్వరలో కేహెచ్ రోడ్డు నుంచి శీనప్పల్లి వరకు 2.55 కోట్లతో, కేహెచ్ రోడ్డు నుంచి కమ్మలవాండ్లపల్లి వరకు 2 కోట్లతో, కోరేవాండ్లపల్లి నుంచి స్టేట్ బార్డర్ వరకు 3 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని మంత్రి సవిత అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాయలసీమను "రత్నాల సీమ"గా తీర్చి దిద్దాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంద న్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. 2014-19 కాలంలో సత్యసాయి జిల్లాకు కియా పరిశ్రమను తీసుకొచ్చామని, ప్రస్తుతం పుట్టపర్తిలో ఏరోస్పేస్, యుద్ధ విమానాల తయారీ పరిశ్రమలను తీసుకువచ్చినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను జీర్ణించుకోలేక వైసీపీ డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. అలాగే పారదర్శకంగా డిఎస్‌సి నోటిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేశామని మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ శేఖర్, ఎస్ఐ రాము సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఆనందరావు, బిజెపి బొట్టు శ్రీనివాసులు, మార్కెట్ డైరెక్టర్ రవీంద్రనాయక్, మండల టిడిపి నాయకులు చింత భాస్కర్‌రెడ్డి, నబీ రసూల్, మందలపల్లి గంగాధర్, గాజులవాండ్లపల్లి వేణుగోపాల్, కమ్మలవాండ్లపల్లి ప్రభాకర్, డీలర్ శేఖర్, శ్రీశైలం శ్రీనివాసులు, కాంట్రాక్టర్ లక్ష్మీనరసు, కమలాకర్ రాయల్, కార్తీక్, కురుబ మల్లికార్జున, వీర మహిళ కావేరి, నాగమణి, మాజీ సర్పంచు నరసింహమూర్తి, పాలసముద్రం ఆదినారాయణ, బూదిలివాండ్లపల్లి బాలకృష్ణ, పాలసముద్రం మనోహర్, కురుబ మహేంద్ర, ఇతర అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్న మంత్రి

# బడి పిలుస్తోంది భవిష్యత్తును తీర్చిదిద్దే పిలుపు

### మండల విద్యాశాఖ అధికారి విజయ కుమారి

కళ్యాణదుర్గం, జూన్ 1: ప్రభాతవార్త



చాపిరిలో"బడి పిలుస్తోంది" తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈఓ విజయకుమారి

"బడి పిలుస్తోంది" అనేది కేవలం ఒక నినాదం మాత్రమే కాదని, ప్రతి చిన్నారి విద్య హక్కును గుర్తు చేసే సామాజిక సందేశమని, పాఠశాల వయస్సు గల ప్రతి బాలబాలిక విద్యకు దూరం కాకుండా చూడాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం విద్యా వికాసానికి మార్గదర్శకంగా నిలుస్తోందని కళ్యాణ్ దుర్గం మండల విద్యాశాఖ అధికారి విజయకుమారి పేర్కొన్నారు.. సోమ వారం కళ్యాణదుర్గం మండలంలోని చాపిరి ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన "బడి పిలుస్తోంది" కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) శ్రీమతి విజయకుమారి హాజరై తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు. ప్రవేశాల నమోదు (ఎన్‌రోల్మెంట్) కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ సమావేశంలో ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ బోధన, మౌలిక వసతులు వంటి అనేక సౌకర్యాలు అందు బాటులో ఉన్నాయని ఆమె వివరించారు. విద్యా ర్థుల మేధో, సామాజిక, నైతిక అభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలు సమర్థవంతమైన వేదికలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. సుమారు పదిమంది విద్యార్థుల తల్లిదండ్రులతో నేరుగా మాట్లాడిన ఎంఈఓ విజయకుమారి, పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెరగడం అనేది కేవలం విద్యాశాఖ బాధ్యత మాత్రమే కాకుండా సమాజం మొత్తం బాధ్యత అని ఆమె అన్నారు. "బడి పిలుస్తోంది" అనే నినాదం ప్రతి ఇంటికి విద్యా ప్రాముఖ్య తను చాటుతోంది. పాఠశాల మానేసిన పిల్లలను తిరిగి విద్యాబాట పట్టించడం, పాఠశాల వయస్సు పిల్లలందరినీ బడిలో చేర్పించడం, విద్య ద్వారా సమాజా భివృద్ధిని సాధించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, సీఆర్ఎంటీలు, ఆశా వర్కర్లు పాల్గొని గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

# ఆటో నుంచి జారిపడి విద్యార్థిని మృతి

కంబదూరు, జూన్ 1 ప్రభాతవార్త

కంబదూరు మండలం జెల్లిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని లావణ్య (13) ప్రమాదవశాత్తు ఆటో నుంచి జారిపడి మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. లావణ్య కంబదూరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీ లో 8వ తరగతి చదువుతోంది. ఆదివారం వ్యాపార నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి ధర్మవరం వెళ్లి తిరిగి వస్తుండగా, ప్రయాణిస్తున్న ఆటో నుంచి ప్రమాదవశాత్తు జారిపడి కింద పడింది. ఈ ఘటనలో ఆమె తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విద్యార్థిని మృతి వార్త తెలిసిన వెంటనే పాఠశాల ప్రిన్సిపల్ రూఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, సిబ్బంది బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కల్పించారు.

# కార్యాలయంలో స్కూటీకి చార్జింగ్ పెట్టిన అధికారి

బ్రహ్మసముద్రం జూన్ 1 ప్రభాతవార్త




కార్యాలయంలో కరెంట్ స్కూటీని చార్జింగ్ పెట్టిన దృశ్యం

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారి తాను విధులకు సరిగా హాజరు కావడం లేదన్న విమర్శలతో పాటు తన వాహనం చార్జింగ్ స్కూటీ దర్జాగా కార్యాలయం కరెంటు వాడుకుంటున్న ఉన్నతాధికారులు మాత్రం తమకేమీ కనబడటం లేదన్నట్టు వ్యవహరించడంపై ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి దీనికి తోడు కార్యాలయానికి అధికారి ఎప్పుడు వస్తారు ఎప్పుడు వెళతారో తెలియకుండా ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా ఉన్నత అధికారుల స్పందించి సదురు అధికారిపై చర్యలు తీసుకుంటారా వేచి చూడాలి.

# భూముల స్వాధీనంకు ప్రతిపాదనలు సిద్ధం.. తహసిల్దార్

డి.హిరెహాళ్ జూన్ 1 ప్రభాతవార్త



విలేకరులతో మాట్లాడుతున్న తహసిల్దార్

రైలు పట్టాలు డబుల్ లైన్ ఏర్పాటుకు భూములను స్వాధీనం చేసుకునేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపుతున్నట్టు తహసిల్దార్ ఎస్. శ్రీనివాసులు తెలిపారు. సోమవారం డి.హిరెహాళ్ మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ను సంప్రదించిన విలేకరులతో మాట్లాడుతూ అనంతపురం జిల్లా కలెక్టర్, సౌత్ వెస్టన్ రైల్వే విభాగం బెంగళూరు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ సమర్పించిన ప్రతిపాదన ప్రకారం భూముల స్వాధీనం, రైతులకు చెల్లించాల్సిన పరిహారం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపడం జరిగిందని తాసిల్దార్ తెలిపారు. కర్ణాటక చిక్కజాజూర్ నుండి డి.హిరెహాళ్ మండల పరిధిలోని పలు గ్రామాలను కలుపుతూ బళ్ళారి కి వెళ్లే 185 కిలోమీటర్ల రైల్వే పట్టాలు డబుల్ లైనుకు 68.956 ఎకరాల భూమిని రైతుల నుండి స్వాధీనం చేసుకోవడం జరిగిందని అందుకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని తాసిల్దార్ చెప్పారు. భూ స్వాధీన సవరణ చట్టం 2008 సెక్షన్ 206 ప్రకారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయుటకు భూముల వివరాల సమర్పణ పొందపరచినట్లు ఆయన తెలిపారు. సూచన 1, 2 ప్రకారం, భారత ప్రభుత్వం చిక్కజాజూర్ నుండి బళ్లారి వరకు 185 కి.మీతో రైల్వే పట్టాలు డబ్లింగ్‌ఖ ప్రాజెక్టును ప్రత్యేక రైల్వే ప్రాజెక్టుగా ప్రకటించడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్ సదరు భూములకు సంబంధించి ఆర్ ఎస్ ఆర్ రికార్డులు, సర్వే సెట్‌డివిజన్ రికార్డులు తదుపరి చర్య నిమిత్తం సమర్పించవలసినదిగా ఆదేశించడంతో సిద్ధం చేసి పంపినట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు డిహిరేహళ్ తాసిల్దార్ తో పాటు మండల ల్యాండ్ సర్వే అధికారి, సంబంధిత గ్రామ రెవిన్యూ అధికారులు, రైల్వే డిపార్టుమెంటు అధికారులు సదరు ట్రాక్ డబ్లింగ్ ప్రాజెక్టుకి సంబంధించిన భూములను తనిఖీ చేసి మొత్తం 68.956 సెంట్ల భూమి స్వాధీనం కోసం ప్రతిపాదన సమర్పించబడిందని తహసిల్దార్ వివరించారు. మండల పరిధిలోని ఓబులాపురం, డి.హిరెహాళ్, హిర్దెహాళ్, పులకుర్తి, సోమలాపురం, కూడ్లూరు, కదలూరు, పులికల్లు గ్రామాల పరిధిలోని రైతుల భూములను స్వాధీనం చేసుకున్నట్లు తాసిల్దార్ తెలిపారు.

# పెన్షన్లు పంపిణీ చేసిన ఎంపీడీవో

బ్రహ్మసముద్రం జూన్ 1 ప్రభాతవార్త



పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో

ప్రతినెలా వృద్ధులకు అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య మండలంలోని గొంచి రెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న వృద్ధాప్య పెన్షన్ లను లబ్ధిదారులకు అందించారు ప్రతి నెల పారదర్శకంగా పెన్షన్ల పంపిణీ జరగాలని ఎంపీడీవో సచివాలయ సిబ్బందికి సూచించారు.

# అద్దె వాహనాలు నకిలీ అగ్రిమెంట్లపై విచారణ జరపాలి - సిపిఎం

చిలమత్తూరు, జూన్ 1 ప్రభాతవార్త



వినతిపత్రం అందచేస్తున్న సిపిఎం నాయకులు

అద్దె వాహనాలు వినియోగించకపోయినా వినియోగించినట్లు తప్పుడు బిల్లులతో నకిలీ అగ్రిమెంట్లు సృష్టించి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన గతంలో పనిచేసిన ఎంపిడిఓలపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని చిలమత్తూరు మండల సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం చిలమత్తూరు ఎంపిడిఒ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల పన్నుల రూపంలో సమకూరిన ప్రభుత్వ ధనాన్ని దోచుకోవడానికి తప్పుడు బిల్లులు, నకిలీ అగ్రిమెంట్లు సృష్టించడం అత్యంత తీవ్రమైన అవినీతి చర్య అన్నారు. ఆర్టీఐ, పత్రికల ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ వ్యవహారంపై స్వతంత్ర విచారణ జరిపి బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని రికవరీ చేసి, అవినీతికి పాల్పడిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. అనంతరం తహశీల్దార్ మనోజ్‌కుమార్, ఎంపిడిఒహరికృష్ణ బాలాజీ, డిప్యూటీ ఎంపిడిఒ భాస్కర్‌లకు వినతిపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రామచంద్ర, లక్ష్మినారాయణ, సుధాకర్, నరసింహ, నాగరాజు, అశ్వర్థరెడ్డి, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ కుటుంబానికి పెద్ద ఆసరా : బూత్ కన్వీనర్ అల్తాఫ్

కనేకల్ జూన్ 01 ప్రభాతవార్త



పెన్షన్ పంపిణీ చేస్తున్న బూత్ కన్వీనర్ అల్తాఫ్

కనేకల్ మండలం లోని ఒకటవ వార్డులో సోమవారం పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ అల్తాఫ్, గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా అల్తాఫ్ మాట్లాడుతూ, రాయదుర్గం నియోజకవర్గ ఇన్‌చార్జి కాలువ శ్రీనివాసులు మార్గదర్శకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి వారి ఇళ్ల వద్దకే పింఛన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువుల కోసం పింఛన్ పథకాన్ని ప్రారంభించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కు దక్కుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్ మొత్తాన్ని రూ.4,000కు పెంచి అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో కూడా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జయరామ్ రామచౌదరి ఆధ్వర్యంలో పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాం చౌదరి మాట్లాడుతూ ఒకటవ తేదీ వచ్చిందంటేనే అవ్వలు, తాతల ముఖాల్లో చిరునవ్వులు వెల్లివిరుస్తున్నాయని, ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందించే విధానం ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు . గ్రామస్తులు, లబ్ధిదారులు ఈ కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# నేడే శ్రీఎర్రితాత ఆరాధనోత్సవాలు

బెలుగుప్ప జూన్ 1ప్రభాతవార్త



బెలగుప్ప మండల కేంద్రంలోని భక్తుల ఆరాధ్యదైవంగా. వెలుగొందుతున్న అవధూత ఎర్రతాత ఆరాధనోత్స వాల. 2తేదీ మంగళవారం నుంచి మూడురోజులు పాటు ఘనంగా నిర్వహి స్తున్నట్లు గ్రామస్థులు ఆలయకమీట్ సభ్యులు తెలిపారు మండల కేంద్రంలో శాంతి ధామంలో జరుగుతాయని మంగళవారం సాయంత్రం గంగా పూజ ధ్వజారోహణ రాత్రికి నంది వాహన సేవ నిర్వహిస్తూమన్నరు ఈ నెలలో 3తేదీ నాడు శ్రీవారి ఉత్సవము ఉదయం 8గంటలకు అభిషేకాలు బిల్వార్చన పల్లకి సేవ నిర్వహిస్తూమన్నరు సాయంత్రం స్వామికి శేషతల్పఅలంకరణ పవిత్రథ ర్శనమ అర్చనలు రాత్రి10గంటలనుంచి ఊరేగింపు చేపడుతున్నారు. 4తేదీ రోజు ఉట్ల పరష. ఛత్ర ప్రభ అలంకరణ అర్చనలు సాయంత్రమ ఉట్ల పరష కోలాటం రాత్రి భజనల 1988.89బ్యాచ్ చెందన విద్యార్థులు 3.4.తేదీలో అన్న ధనకార్యక్రమం నిర్వహిస్తున్నారు.

# మండలానికి 2,000 క్వింటాళ్ల వేరుశెనగ విత్తనం కేటాయింపు

### -ఉరవకొండ మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు



విలేఖరులతో మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు

వార్త ప్రభావం

ఉరవకొండ, జూన్ 1 ప్రభాతవార్త

ఉరవకొండ మండలానికి ప్రభుత్వం 2,000 క్వింటాళ్ల వేరుశెనగ విత్తనాన్ని కేటాయించడం జరిగిందని మండల వ్యసాయాధికారి బి.రామకృష్ణుడు సోమవారం తెలిపారు. రాయితీ వేరుశెనగ విత్తన ధరలు కేటాయించి రెండు వారాలు గడిచిపోయినా మండలాలకు వేరుశెగన విత్తన కేటాయింపులు, రిజిస్ట్రేషన్లు, పంపిణీ ప్రారంభించకపోవడంపై గతనెల 29వ తేదీన 'వార్త'లో "ధరల ఖరారు సరే..రిజి స్ట్రేషన్లు, పంపిణీ ఎప్పటి నుంచి..?!" అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడటంతో జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించింది. మండలానికి కే6 రకం విత్తనాలు 1,800 క్వింటాళ్లు, టీసీజీఎస్-1694 రకం 100 క్వింటాళ్లు, కదిరి, లేపాక్షి-1812 రకం 100 క్వింటాళ్లను కేటాయించారని ఏవో బి.రామకృష్ణుడు తెలిపారు. కే6, టీసీజీఎస్-1694 రకాల విత్తనం పూర్తి ధర 10,200 రూపాయలు కాగా 40శాతం రాయితీ 4,080 రూపాయలు పోను రైతు 6,120 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అర ఎకరానికి ఒక బస్తా (30 కేజీలు), ఎకరంకు రెండు బస్తాలు, ఐదు ఎకరాలపైన ఎంత భూమి ఉన్నా మూడు బస్తాల విత్తనం అందించడం జరుగుతుందన్నారు. రైతులు రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది వద్ద పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పేర్లు నమోదు చేసుకున్న రైతులకు త్వరలోనే విత్తనం పంపిణీ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో సూచించారు.

# రైతుల అభివృద్ధి, దిగుబడులు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోండి

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా , జూన్ 1, ప్రభాతవార్త ప్రతినిధి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

రైతుల అభివృద్ధికి, దిగుబడులు పెంచడానికి అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలనీ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఖరీఫ్ సీజన్ ముందస్తు ప్రణాళికలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు నూతన వంగడాలను ప్రోత్సహించాలని, మట్టి నమూనాల ఆధారంగా ఎరువులు



హాజరైన సంబంధిత శాఖల అధికారులు

ఉపయోగించేలా చూడాలని, సీజన్‌లో ఎరువుల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సేంద్రియ వ్యవసాయం, నీటిని సమర్థవంతంగా ఉపయోగించడంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ యంత్ర పరికరాల ఆన్‌లైన్ నమోదుపై అవగాహన కల్పించాలని, అర్హులైన కౌలు రైతులకు సకాలంలో రుణాలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రవేత్తల సలహాలను రైతులకు సకాలంలో చేరవేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.సి. నారాయణ నాయక్, డివిజన్ ఏడీఏ లు, ఏ ఆర్ ఎస్ కదిరి, కె వి కె కల్యాణదుర్గం శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# అడవులను పోలిన ప్రాంతాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్

పుట్టపర్తి, జూన్ 01, ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్

సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం శ్రీ సత్యసాయి జిల్లాలో అడవులను పోలిన ప్రాంతాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ యంత్రాంగంను ఆదేశించారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి పర్యావరణ, అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అధ్యక్షతన ఏర్పాటైన నిపుణుల కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలో ఈ సర్వే నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ అధ్యక్షతన మే 21న రెవెన్యూ డివిజనల్ అధికారులు, అటవీ శాఖాధికారి చక్రపాని , సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అటవీ శాఖ ఆధీనంలో లేని నోటిఫైడ్ రిజర్వ్ ఫారెస్ట్ భూములతో పాటు, అడవులను పోలిన ప్రైవేట్ లేదా ఇతర ప్రభుత్వ భూములను గుర్తించేందుకు నిర్ణీత ప్రోఫార్మాను అధికారులకు అందించారు. కావున, జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్లు తమ పరిధిలోని పూర్తి వివరాలను నిర్ణీత ఫార్మాట్‌లో ఎటువంటి ఆలస్యం లేకుండా తక్షణమే సమర్పించాలని జిల్లా యంత్రాంగం స్పష్టం చేసింది.

# ఒళ్లంతా గాయపర్చుకొని ఆర్టీసీ బస్టాండ్‌వద్ద సైకో వీరంగం..!

- బస్సులను అడ్డుకొని భయాందోళనలకు గురి చేసిన వైనం
- సైకోను అదుపులోకి తీసుకొని ఆసుపత్రికి తరలించిన పోలీసులు

ఉరవకొండ, జూన్ 1 ప్రభాతవార్త



ఒళ్లంతా రక్తగాయాలతో ఆర్టీసీ బస్సును అడ్డగిస్తున్న సైకో

ఒళ్లంతా గాయాలు చేసుకొని సోమవారం మధ్యాన్నం ఉరవకొండ పట్టణంలో సైకో ఒకడు వీరంగం సృష్టించాడు. ఆర్టీసీ బస్సులు, ఇతరత్రా వాహనాల రాకపోకలను అడ్డుకొని స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాడు. శరీరం మొత్తం రక్తం కారుతుండగా మత్తులో ఉన్న అతను ఎవరిపై దాడి చేస్తాడోనని అతన్ని నిలువరించేందుకు కూడా ఎవరూ సాహించలేదు. దీంతో ట్రాఫిక్ స్తంభించిపోగా స్థానికుల సమాచారం మేరకు అక్కడి చేరుకున్న పోలీసులు సైకోను అతికష్టం మీద అదుపులోకి తీసుకొని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రక్తగాయాలతో ఉన్న సైకో స్థానిక శివరామిరెడ్డి కాలనీకు చెందిన లాలు అనే యువకుడిగా స్థానికులు గుర్తించారు. మద్యం మత్తులో ఉన్నప్పుడు అతను ఇలా తనంతట తానే గాయాలు చేసుకొని ఈ హంగామా సృష్టిస్తాడని చెప్పడంతో పోలీసులు అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించి అప్పగించారు.



సైకోను అదుపులోకి తీసుకొంటున్న పోలీసులు

# రైతుల డిసీ ల్యాండ్ రిజిస్ట్రేషన్ లకు అవకాశం కల్పించండి

అమరాపురం జూన్ 1 ప్రభాతవార్త



తహసిల్దార్ కు వినతి అందిస్తున్న దృశ్యం

మండలంలోని డీసీ ల్యాండ్లు కలిగిన భూములకు ఫ్రీ హోల్డ్ నుండి విముక్తి కలిగించి రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా చొరవ తీసుకోవాలని సోమవారం బిజెపి సీనియర్ నాయకులు చంద్రశేఖర్, రమేష్ కుమార్ లు స్థానిక తహసిల్దార్ కు వినతి అందజేశారు. బ్యాంకు నందు పంట రుణాలు తీసుకున్న రైతులు రెన్యువల్ చేసుకోవడానికి వన్ బి ఒరిజినల్ రాకుండా తీరా ఇబ్బందులు పడుతున్నారని, బ్యాంక్ అధికారులు కూడా రైతులకు చాలా ఇబ్బంది పెడుతున్నారని వారు కోరారు. పట్టాదార్ పాస్ పుస్తకం కలిగిన రైతు మరణిస్తే కుటుంబ సభ్యులకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించాలని వారు కోరారు. దీన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# గవిమఠం అభివృద్ధికి రూ.5 కోట్లు నిధులు మంజూరు చేయండి

### -దేవాదాయ ధర్మాదాయశాఖ రాష్ట్ర కమీషనర్ కె.రామచంద్రమోహన్‌కు వీరశైవ సంక్షేమ సమాజం వినతి

ఉరవకొండ, జూన్ 1 ప్రభాతవార్త



దేవాదాయ ధర్మాదాయశాఖ రాష్ట్ర కమీషనర్ కె.రామచంద్రమోహన్‌కు వినతిపత్రం అందిస్తున్న వీరశైవ సంక్షేమ సమాజం బాధ్యులు

ఎంతో ప్రసిద్ధి చెందిన గవిమఠ సంస్థానం అభివృద్ధి కు 5 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయాలని దేవాదాయ ధర్మాదాయశాఖ రాష్ట్ర కమీషనర్ కె.రామచంద్ర మోహన్‌కు వీరశైవ సంక్షేమ సమాజం బాధ్యులు విన్నవించారు. కమీషనర్ సోమవారం గవిమఠాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరశైవ సంక్షేమ సమాజం బాధ్యులు మాట్లాడుతూ గవిమఠంలో భక్తులకు సరైన వసతి సౌకర్యం లేదని ఇక్కడ వసతిగృహాలను ఏర్పాటు చేయాలని, రథానికి శాశ్విత షెడ్‌ను నిర్మించాలని, పట్టణ బైపాస్‌లో గవిమఠం వ్యవస్థాపకులు జగద్గురు కర్త్రృ కరిబసవరాజేంద్రస్వామి పేరుతో ముఖ ద్వారం ఏర్పాటు చేయాలని, గవిమఠం నుండి ఎదురు బసవన్న గుడి వరకు 60 అడుగుల సీసీ రోడ్డు నిర్మించి ఇరువైపులా చెట్లు పెంచాలన్నారు. గవిమఠంలో మౌళిక వసతులను మెరుగుపర్చి ఆస్తులను పరిరక్షించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సంక్షేమ సమాజం అధ్యక్షులు నాగన్నగౌడ్, కార్యదర్శి నిరంజన్‌గౌడ్, నాయకులు చంద్రమౌళి, బొజ్జప్ప, వీరస్వామి, లోకేష్, తిపే ్పస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోనే అత్యధికంగా ఉరవకొండలో 38.2 మిల్లీ మీటర్ల భారీ వర్షం..!

-ఉరుములు, మెరుపులు భారీ ఈదురు గాలులతో కురిసిన వడగండ్ల వర్షం -నేల కూలిన భారీ చెట్లు, తెగిపడ్డ విద్యుత్ తీగలు, పలు కాలనీల్లోకి వర్షపు నీరు -రాత్రంత విద్యుత్ సరఫరా నిలిచిపోయి ఇబ్బందులుపడ్డ పట్టణ, గ్రామీణ ప్రజలు

ఉరవకొండ, జూన్ 1 ప్రభాతవార్త



భారీ వర్షానికి పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలోని పెద్ద చెట్లు కూలిపోయిన దృశ్యం



వాలీబాల్ కోట్‌లో వర్షపునీరు చేరిన దృశ్యం

అనంతపురం జిల్లాలోనే అత్యధికంగా ఉరవకొండలో 38.2 మిల్లీ మీటర్ల వర్షం పడింది. సోమవారం తెల్లవారు జామున ఉరుములు, మెరుపులు, భారీ ఈదురు గాలులతో వడగండ్ల వర్షం కురవడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఏకధాటిగా భారీ వర్షం పడటంతో పట్టణ పరిసర ప్రాంతాల్లోని పదుల సంవత్సరాల క్రితంనాటి అనేక చెట్లు కూలిపోయాయి. శివారు, లోతట్టు కాలనీల్లోకి వర్షపు నీరు చేసి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గాలేని కారణంగా వర్షపు నీరు పారే మార్గంలేక రోడ్లపై పారింది. విద్యుత్ తీగలు పలుచోట్ల తెగిపడటంతో రాత్రంతా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కొన్ని గంటల పాటు పెద్ద శబ్దంతో ఉరుములు, మెరుపులు రావడంతో ప్రజలు అంధకారంలో బయట ఏం జరుగుతోందో అర్థం కాక బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లబుచ్చాల్సి వచ్చింది. ఉదయం మరమ్మతుల తరువాత విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడినా సాయంత్రం నుంచి మళ్లీ సరఫరా నిలిచిపోగా రాత్రికి పునరుద్ధరించారు. సోమవారం తెల్లవార్లు భారీ వర్షం కురిసినా సోమవారం విపరీతమైన ఎండ, ఉక్కపోతతో ప్రజలు సతమతమయ్యారు. కాగా ఈ వర్షం ఖరీఫ్ సాగుకు దోహదపడుతుందని రైతులు చెబుతున్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం...!

### ఓబుల్ నాయనపల్లిలో టీడీపీ నాయకులు పింఛన్లు పంపిణీ..



పెన్షన్లు పంచుతున్న గొట్లూరు సింగిల్ విండో చైర్మన్

ధర్మవరం రూరల్ జూన్ 1 ప్రభాతవార్త

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని....అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా పార్టీ నాయకులు కృషిచేస్తున్నారని గోట్లూరు సింగిల్ విండో చైర్మన్ మేకల రామాంజనేయులు తెలిపారు. ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని ధర్మవరం రూరల్ మండలం ఓబుల్ నాయనపల్లి గ్రామంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు, పరిటాల శ్రీరామ్ సూచనలతో పేదల సేవలో భాగంగా పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోట్లూరు సింగిల్ విండో చైర్మన్ మేకల రామాంజనేయులు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. గ్రామంలోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర పింఛన్ లబ్ధిదారులను పరామర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మేకల రామాంజనేయులు మాట్లాడుతూ... ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబుల్ నాయనపల్లి గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. పింఛన్ పంపిణీ కార్యక్రమం సజావుగా సాగడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

# సబ్సిడీ వేరుశనగ విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి

### - మండల వ్యవసాయ అధికారిని లీనా వసుంధర

గుంతకల్లు, జూన్ 1 ప్రభాతవార్త



వ్యవసాయ అధికారిని లీనా వసుంధర

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 40 శాతం సబ్సిడీ వేరుశనగ విత్తనాల కోసం రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని లీనా వసుంధర పేర్కొన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ 2026కు సంబంధించి ప్రభుత్వం రైతులకు సబ్సిడీ విత్తనాలను అందుబాటులో ఉంచిందన్నారు. విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, మొబైల్ ఫోను తప్పకుండా తీసికెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. విత్తనాలను ప్రతి రైతు తీసుకొని అధిక దిగుబడి సాధించాలని ఆమె కోరారు.

03ATP01.qxd:03ATP01.qxd 02/06/26 11:19 PM Page 1



# సాంఘీక శాస్త్ర సిలబస్‌ను హేతుబద్ధీకరించాలి
## - గిరిజన ఉపాధ్యాయ సంఘం డిమాండ్

అనంతపురం న్యూటౌన్, జూన్ 1 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6 నుండి 10వ తరగతి వరకు సాంఘీక శాస్త్ర సిలబస్ ఇతర సబ్జెక్టులతో పోలిస్తే అత్యధికంగా ఉండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్ పేర్కొన్నారు. ప్రస్తుతం సాంఘీక శాస్త్రంలో చరిత్ర, భూగోళశాస్త్రం, పౌరశాస్త్రం, ఆర్థిక శాస్త్రం వంటి విభిన్న అంశాలను ఒకే సబ్జెక్టులో బోధించాల్సి వస్తోందన్నారు. దీనివల్ల విద్యార్థులపై అధిక విద్యాభారం పడటమే కాకుండా, ఉపాధ్యాయులపై కూడా అదనపు ఒత్తిడి ఏర్పడుతోందని తెలిపారు. ఇటీవల సిలబస్ సంస్కరణలలో భాగంగా గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రం వంటి సబ్జెక్టులలో పాఠాల సంఖ్య తగ్గించబడినప్పటికీ, సాంఘీక శాస్త్రంలో మాత్రం ఇప్పటికీ అధిక పాఠ్యభారం కొనసాగుతోందన్నారు. ముఖ్యంగా ఉన్నత తరగతుల్లో ప్రతి పాఠం విస్తృత సమాచారం, మ్యాపులు, విశ్లేషణాత్మక అంశాలు కలిగి ఉండటంతో బోధనకు ఎక్కువ సమయం అవసరమవుతోందని చెప్పారు. విద్యార్థులపై ఒత్తిడిని తగ్గించాలని ప్రభుత్వం, విద్యాశాఖ పదేపదే సూచిస్తున్న నేపథ్యంలో సాంఘీక శాస్త్రంలో కొనసాగుతున్న అధిక సిలబస్ ఆ లక్ష్యానికి విరుద్ధంగా ఉందని రవీంద్రనాథ్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను పూర్తిచేయడానికే అధిక సమయం వెచ్చించాల్సి వస్తుండటంతో, విద్యార్థులకు అంశాలపై లోతైన అవగాహన కల్పించే అవకాశాలు తగ్గిపోతున్నాయని తెలిపారు. ముఖ్యంగా 6వ, 7వ తరగతుల నూతన సిలబస్‌లో గత విద్యా సంవత్సరంతో పోలిస్తే పాఠ్యాంశాల పరిమాణం పెరగడం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. విద్యార్థుల వయోస్థాయి, అభ్యసన సామర్థం, గ్రహణ శక్తిని దృష్టిలో ఉంచుకొని సిలబస్ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అధిక సిలబస్ కారణంగా విద్యార్థులు కొత్త భావనలను అర్థం చేసుకోవడంలో, నేర్చుకున్న విషయాలను నిలుపుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యా శాఖ, ఎస్‌సిఈఆర్‌టి అధికారులు సాంఘీక శాస్త్ర సిలబస్‌ను పునఃసమీక్షించి, విద్యార్థుల అభ్యసన స్థాయికి అనుగుణంగా హేతుబద్ధీకరించాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం తరఫున డిమాండ్ చేశారు. అదేవిధంగా, 6 నుండి 10వ తరగతి వరకు సాంఘీక శాస్త్ర బోధనకు ఇద్దరు ఉపాధ్యాయుల వ్యవస్థను అమలు చేయాలని కోరారు. ఒకే ఉపాధ్యాయుడిపై అధిక సిలబస్, అనేక తరగతుల బోధన భారం మోపడం విద్యా నాణ్యతను దెబ్బతీసే అవకాశముందని పేర్కొన్నారు. సాంఘీక శాస్త్రం బాధ్యతగల పౌరులను తీర్చి దిద్దే కీలకమైన సబ్జెక్టు కావడంతో, ఈ సబ్జెక్టుకు తగిన ప్రాధాన్యం కల్పిస్తూ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డెగావత్ రవీంద్రనాథ్ విజ్ఞప్తి చేశారు.

# జేఈఈ అడ్వాన్స్‌లో నారాయణ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ



ఉత్తమ ప్రతిభను చూపిన విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 1 ప్రభాతవార్త

సోమవారం ప్రకటించిన ప్రతిష్టాత్మక జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో అనంతపురం నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చూపి జిల్లాకే గర్వకారణమయ్యారు. ఓతూరి అబు సాజిద్ ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో 5793 ర్యాంక్ (ఓబిసి-1287ర్యాంకు), డి.ఫయాజ్ అహ్మద్ 6310 (ఓబిసి-1421 ర్యాంకు) ర్యాంకు సాధించి ప్రతిష్టాత్మక ఐఐటీలలో సీట్లను సాధించారు. ఐఐటీలో మొత్తం 17వేల సీట్లు ఇంజనీరింగ్ సీట్లు ఉన్నాయి.

ఇందులో నారాయణ విద్యార్థులు అఖిల భారత స్థాయిలో వివిధ కేటగిరిలలో జి.సుహాస్ 1951, బి.ప్రషిత 2810, పునీత్‌చౌదరి 3765, మాలపాటి కీర్తి 5534, రాజ్ నిఖిలేష్ 9093 ఆల్‌ఇండియా ర్యాంకులు సాధించి జిల్లాలో అత్యుత్తమ ప్రతిభను చాటారు. ఈ విద్యార్థులందరికీ నేరుగా ఐఐటీలో ఇంజనీరింగ్ సీట్లు వస్తాయి. నారాయణ విద్యాసంస్థల కరికులం, అత్యుత్తమ బోధన, నిరంతర పర్యవేక్షణ చేసే అధ్యాపక బృందం, విద్యార్థుల పట్టుదల, శ్రమ, తల్లితండ్రుల ప్రోత్సాహంతో ఈ అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి సాధ్యమైందని నారాయణ విద్యాసంస్థల కోర్ డీన్ బికే బద్రీనాథ్ తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను, బోధన చేసిన అధ్యాపక బృందానికి బి కే బద్రీనాథ్, డీన్ శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకట నారాయణ, డీజీఎంలు వెంకటరామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్‌లు రవిశంకర్ రెడ్డి, ఓబన్నగౌడ్, శిఖామణి, శ్రీధర్ బాబు, హిమబిందు, శైలజ, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# వికసిత్ భారత్ సాధనలో యువత పాత్ర కీలకం




మాట్లాడతున్న వెంకటేష్

అనంతపురం న్యూటౌన్, జూన్ 1 ప్రభాతవార్త

వికసిత్ భారత్‌లో యువత పాత్ర కీలకమని యువజన జాగృతి సొసైటీ వ్యవస్థాపకులు వెంకటేష్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్సార్ కళాశాలలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ మేరా యువభారత్ ఆధ్వర్యంలో ఈ నెల 28 నుండి 1వ తేది వరకు జరిగిన యూత్ క్లబ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడు తూ.. యువత సామాజిక సేవపై దృష్టి సారించాలని, వికసిత్ భారత్ సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువ జన సంఘాల ఏర్పాటు, సంస్థాగత నిర్మాణంతో నాయకత్వ లక్షణాలు పెంపొం దించుకో వాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయం వికసిత్ భారత్ 2047 సాధనలో యువత పాత్ర కీలకమన్నారు. ఎటువంటి రాజకీయ నేపథ్యంలేని యువత ముందుకు వచ్చి రాజకీయాలలో కీలకంగా వ్యవహరించాలన్నారు. సమాజం, దేశాభివృద్ధిలో తమ వంతుగా యువత పాలుపంచుకోవాలని ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపుకు స్పందన కలగాలన్నారు. అనంతరం ఉత్తమ యువతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్తలు మనోహర్, మేరా యువభారత్ వాలంటీర్ జ్ఞానేశ్వర్, కృష్ణవంశీ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన వేరుశనగకు రిజిస్ట్రేషన్ చేసుకోండి..వ్యవసాయధికారి



మండల వ్యవసాయధికారి శ్యామ్ సుందర్‌రెడ్డి ఫైల్‌ఫోటో

బుక్కరాయసముద్రం జూన్ 1 ప్రభాతవార్త

రైతు సోదరులు సబ్సిడీ విత్తన వేరుశనగకు రిజిస్ట్రేషన్‌చేసుకోవాలని మండల వ్యవసాయధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగ ఆయన మాట్లడుతూ మండలంలో వేరుశనగ సాధారణ విస్తీర్ణం 3824 హెక్టార్‌లు కాగా ప్రస్తుతం మండలానికి 1500 క్వింటాళ్ళు కేటాయించారు.

ఇందులో కె-6 రకం 1200 క్వింటాళ్ళు,100 కింటాళ్ళు కె-1812 రకం,200 కింటాళ్ళు టిసిజిఎస్- 1694 రకం,కేటా యించా రు.కె-6 పూర్తి ధర రూ 10200 కాగా సబ్సిడి 40% అనగా 3800 పోను 5700 రూపాయలు రైతు చెల్లించాలి.అదేవిధంగా టిసిజిఎస్ 1694 పూర్తి ధర 10200 కాగా సబ్సిడి 40% పోను 4080 రైతువాట 6120 రూపా యలు చెల్లించవలసి ఉంటుంది.ఒక ఎకరం ఉన్న రైతుకు ఒక బ్యాగు, ఎకరం నుండి రెండు ఎకరాలు ఉన్న రైతుకు రెండు బ్యాగులు,రెండు నుండి 3 ఎకరాల పై ఎంత ఉన్న ఆ రైతుకు 3 బ్యాగులు అందజేయడం జరుగుతుందన్నారు.వేరుశనగ విత్తన కాయలు కావలసిన రైతులు పట్టా పాసు పుస్తకం, ఆధార్‌కార్డు,మొబైల్ ఫోన్‌తీసు కొని స్థానిక రైతుసేవా కేంద్రం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా పచ్చిర రొట్టెవిత్తనాలు కూడ 50% సబ్సిడితో పై పిల్లి పెసర, జనుము, జీలుగలు,ఇచ్చుచున్నామని రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల ని కోరడమైనది.

### జెఈఈ మెయిన్స్‌లో ఎస్‌ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 1 ప్రభాతవార్త


నగరంలోని ఎస్‌ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు సోమవారము వెలువడిన జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్‌లో చరిత్ర సృష్టించాయి. ఎస్.దేవేంద్ర ఆల్ ఇండియా 521 ర్యాంకు సాధించారు. డి.రితికభాయ్ ఆల్ ఇండియా 15 95 ర్యాంకు సాధించి నారు. ఈ ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్ ఏ.వరదా రెడ్డి, డైరెక్టర్స్ ఏ.మధుకర్ రెడ్డి, ఎ.సంతోష్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సీఈఓ సురేందర్ రెడ్డి, జీఎం.రా జేంద్రప్రసాద్ విద్యార్థులను అభినందించారు. అనంతపురం జోనల్ ఇన్చార్జి ఎం.శివకుమార్ ర్యాంకుల సాధించిన విద్యా ర్థులను అభినందించారు. వారి తల్లిదండ్రులకు సన్మానం చేసి ఘనంగా కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీన్ కె.రాధాకృష్ణ ఏజీఎం సి.కల్ప న, ప్రిన్సిపల్స్ కె.జగదీష్ బాబు, డి.నిర్మల, ఎమ్.భవానీ పాల్గొ న్నారు.

# ప్రశాంతంగా అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 1 ప్రభాతవార్త

పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే2026కు సంబంధించి సోమవారం అనగా 2905-2026 అనంతపురం జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షల నిర్వహణ పకడ్బందీగా జరిగింది. బయాలజీ సైన్స్ పరీక్షకుగాను 34 (4486 ఎస్ఎస్‌సి) (ఏపీ ఓఎస్ఎస్05+ఇంటర్365)2.(3532 ఎస్ఎస్‌సి)-(ఏపీ ఓఎస్ఎస్05+ ఇంటర్327) హాజరు శాతం 79 నమోదు అయినది 05 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు 27 సెంటర్లను అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారి బి.శ్రీనివాస రావు గారు 03 సెంటర్స్ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లా మొత్తం 30 పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస రావు తెలిపారు.

# డిఎస్సీలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం
## - నియోజకవర్గ యూత్ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి



జూనియర్ కళాశాల ముందు నిరసన తెలుపుతున్న వైఎస్ఆర్‌సిపి నేతలు

శింగనమల, జూన్ 1 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం మెగా డిఎస్సీ పేరుతో యువతను మోసం చేసిందని వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ యూత్ కన్వీనర్ దుద్దుకుంట భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల వద్ద ప్రభుత్వ వైఖరికి నిరసనగా వారు ప్లెక్సీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిఎస్సీలో అన్యాయం జరిగిన అభ్యర్థులకు తక్షణమే న్యాయం చేయాలని లేదంటే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బాధ్యులుగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుట్లూరు మండల కన్వీనర్ ఉమా మహేశ్వర్‌రెడ్డి, శింగనమల యూత్ కన్వీనర్ ముని, నాగార్జున, భాస్కర్‌రెడ్డి, ఆలీబాషా, వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

# పొగాకు ఆరోగ్యానికి హానికరం
## - తరిమెల వైద్యాధికారి డా.శంకర్‌నాయక్




ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

శింగనమల, జూన్ 1 ప్రభాతవార్త

పొగాకు ఆరోగ్యానికి హానికరమని తరిమెల వైద్యాధికారి డా.శంకర్‌నాయక్ పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పొగాకు వినియోగం వల్ల వచ్చే దుష్ప్రభావాలను మద్యం, డ్రగ్స్, అనేక రకాల మత్తు పదార్థాలను అలవాటు చేసుకుని యువత క్యాన్సర్ భారిన పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పొగాకు వల్ల వచ్చే దుష్ప్రభావాలు తెలుసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయుస్ వైద్యాధికారి డా.కృష్ణవేణి, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లోకేష్‌ను బర్తరఫ్ చేసి డిఎస్సీపై సిబిఐ విచారణ జరిపించాలి
## - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత - యువజన విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద భరీ ధర్నా



ధర్నాలో పాల్గొన్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

అనంతపురం సిటీ, జూన్ 1 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన మెగ ఆడిఎస్సీలో జరిగిన అక్రమాలు వెలుగులోకి రావాలంటే మంత్రి నారాలోకేష్‌ను బర్తరఫ్ చేసి సిబిఐ విచారణజరిపించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. డిఎస్సీ నిర్వహణలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్‌ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌ఎదుట సోమ వారం భారీ ధర్నాను నిర్వహించారు. కార్యక్రమానికి యువజన విభాగం నేతలతో కలిసి వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయ ంలో అధికారంలోకి వస్తే ఉద్యోగాల కల్పన చేస్తామని లేకుంటే నిరుద్యోగ బృతి అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు ప్రభుత్వం రెండేళ్ల గడుస్తున్నా ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. డిఎస్సీని భర్తీ పేరిట నియామకాలు చేపట్టి అనర్హులకు ఉద్యోగాలు అందించి లక్షలాది రూపాయలు దండుకుని అర్హులైన నిరుద్యోగులకు మోసం చేశారన్నారు. డిఎస్సీ అక్రమాలు వెలుగు చూడాలంటే సిబిఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ.. యువగళం పేరుతో నారాలోకేష్ చేపట్టిన పాదయాత్రలో యువతకు అనేక హామీలను గుప్పించి డిఎస్సీపై తొలి సంతకం చేశారన్నారు. అయితే డిఎస్సీ నియామకంలో మెరిట్ లిస్ట్ విడుదల చేయకుండా అంతర్గతంగా అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. డిఎస్సీలో అక్రమాలకు పాల్పడి పేద విద్యార్థుల కడుపుకొట్టారన్నారు. మెగా డిఎస్సీ పేరుతో దగా డిఎస్సీ నిర్వహించారని విమర్శించారు. డిఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టే వరకు వైసిపి యువజన విభాగం పోరాడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో యవుజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, రామాంజి, రాష్ట్ర అధికార ప్రతినిధి మారుతినాయుడు, రాష్ట్ర కార్యదర్శి నరేందర్‌రెడ్డి, రాజేష్‌రెడ్డిలతోపాటు పలువురు యువజన విభాగం నేతలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతను మోసం చేసింది వైసీపీ ప్రభుత్వమే
## - టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరశురామ్



బండి పరశు రామ్

అనంతపురం న్యూటౌన్, జూన్ 1 ప్రభాతవార్త

ఘత వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు రాష్ట్రంలో దాదాపు 2 లక్షల ఉద్యోగాలు కాలిగా ఉన్నప్పటికీ ప్రతి జనవరి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని జగన్ ప్రభుత్వం ప్రకటన చేసి 5 సంవత్సరాలు ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయకుండా కాల యాపన చేసి మోసం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరశురామ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కూడా విడుదల చేయకుండా కనీసం విద్యార్థులకు వారు చదివిన సర్టిఫికెట్స్ కూడా రానివ్వకుండా మోసం చేసింది జగన్ ప్రభుత్వం అన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే విద్యార్థులకు తల్లికి వందనం విడుదల చేసి గడిచిన 23 నెలల్లోనే రెండు సార్లు డిఎస్సీ ద్వారా ఉపాధ్యా యులు పోస్టులు భర్తీ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు బాబు కూటమి ప్రభుత్వం అంటే ఏంటో నిరూపించడం జరిగిం దన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనేక సాఫ్ట్‌వేర్ కంపినిలు తీసుకొచ్చి కోట్ల రూపాయలు పెట్టుబడులతో నిరుద్యోగ యువతకు లక్షల్లో ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా విద్యాశాక మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ప్రయత్నం చేయడం రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు నిరుద్యోగ యువత హర్షం వ్యక్తం చేయడం జరిగిందన్నారు. వైసీపీ చేస్తున్న తప్పుడు ఆరోపణలు మేము నమ్మం అంటున్న ఇంకా బుద్ధి రానీ వైసీపీ నాయకులను మరొక్క సారి బుద్ది చెప్పాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు.

# నేటి నుంచి రాయితీ వేరుశనగ విత్తనం పంపిణీ రిజిస్ట్రేషన్ ప్రారంభం
## - ఏఓ ఎన్.అన్వేష్‌కుమార్



ఏఓ ఎన్.అన్వేష్ కుమార్

శింగనమల, జూన్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని రైతులందరికీ నేటి నుంచి 40శాతం రాయితీతో వేరుశనగ విత్తన పంపిణీ రిజిస్ట్రేషన్ అన్ని రైతు సేవా కేంద్రాలలో ప్రారంభం అవుతుందని మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండలానికి కె-6 రకం 1500 క్వింటాళ్లు, టిసిజిఎస్-1694 రకం 200 క్వింటాళ్లు కేటాయించడం జరిగిందన్నారు. కె-6రకం, టిసిజిఎస్-1694రకం వేరుశనగ క్వింటా పూర్తి ధర రూ.10,200 కాగా 40 శాతం రాయితీ పోను రైతు రూ.6120 చెల్లించాల్సి ఉంటుందన్నారు. 30 కెజిల వేరుశనగ బస్తాపై రైతు 1836 చెల్లించాల్సి ఉంటుందని, అర ఎకరా ఉంటే ఒక బస్తా, అర్థం ఎకరా నుంచి ఒక ఎకరా ఉంటే రెండు బస్తాలు, ఎకరా కంటే ఎక్కువ భూమి ఉంటే 3 బస్తాలు పంపిణీ చేయబడునని, వేరుశనగ విత్తనం కావాల్సిన రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకంతో రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలన్నారు.

# అర్హులైన వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయండి
## - ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బండారు కుళ్లాయప్ప



తహాశీల్దారు శేషారెడ్డికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

శింగనమల, జూన్ 1 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా అర్హులైనవారందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సోమవారం మండల కేంద్రంలోని తహాశీల్దారు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బండారు కుళ్లాయప్ప తహాశీల్దారు శేషారెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో చాలా మంది సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని, వారి పిల్లలు కూడా పెద్ద వారైనా ఇప్పటికీ ఇంటి స్థలం లేక జీవిస్తున్నారని కావున ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ మూడు సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేసి వారికి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ సందర్బంగా తహాశీల్దారు స్పందిస్తూ గ్రామాల్లో అర్హులైన వారిని గుర్తించి జాబితాను తయారు చేశామని, త్వరలోనే ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వం ద్వారా ఇంటి పట్టాలు వచ్చే విధంగా కృషి చేస్తామన్నా రు.

# పిజిఆర్ఎస్ అర్జీలను సత్వరం పరిష్కరించాలి జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



పిజిఆర్ఎస్ అర్జీలను సత్వరం పరిష్కరించాలి జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

అనంతపురం కలెక్టరేట్ జూన్ 01 ప్రభాతవార్త

..అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జునరెడ్డి, ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ప్రజల నుంచి 521 అర్జీలను జిల్లా జాయింట్ కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వస్తున్న అర్జీలను సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. నాణ్యతగా అర్జీల పరిష్కారం చేయాలని, ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించడం అత్యంత ముఖ్యమన్నారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. గడువు లోపు అర్జీలను పరిష్కరించడంపై ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.డి.ఎస్.సి 2025 కి సంబంధించి జిల్లాలో 811 పోస్టులను గుర్తించడం జరిగిం దని, అందులో 755 పోస్టు లను భర్తీ చేయడం జరిగిందని, అత్యంత పారదర్శకంగా డి.ఎస్.సి2025ని నిర్వహించామని, ఇందుకు సంబంధి ంచిన గ్రీవెన్స్ లను కూడా మూడు స్థాయిల్లో సజావుగా ప రిష్కరించడం జరిగిందని డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ డీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, సిపిఓ అశోక్ కుమార్, డిఎండబ్ల్యుఓ రామసు బ్బారెడ్డి, డిటిసి వీర్రాజు, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, హార్టికల్చర్ డిడి ఉమా దేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.గంగాధర్ రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, హౌసింగ్ పిడి శైలజ, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, మెప్మా పిడి విశ్వజ్యోతి, డిసిఓ అరుణకుమారి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, సెక్షన్ సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జలధార జలహారతి కి మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్



జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 1 ప్రభాతవార్త

జలధార జలహారతి కార్యక్రమం కింద మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎన్ఆర్ఈజిఏ, జలధార, పీఎం సూర్య ఘర్, అగ్రికల్చర్, జి.ఎస్. డబ్ల్యు.ఎస్, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎపిడిలు, ఎపిఓలు, సంబంధిత శాఖల మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జలధార జలహారతి కార్యక్రమం వ్యవసాయానికి సంబంధించి ఎల్.నినో వల్ల పిఎండిఎస్ పద్ధతిలో విత్తనాలు వేయించేలా చూడాలని, ఈ పద్ధతిలో విత్తనాలను నాటడం ద్వారా తక్కువ వర్షపాతంతో కూడా పంటలు పండుతాయని, వర్షాభావ పరిస్థితుల్లో పిఎండిఎస్ పై రైతులకు క్షేత్రస్థాయికి వెళ్లి వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. తాసిల్దార్ లు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సెన్సెస్ కార్యక్రమాన్ని జి.ఎస్. డబ్ల్యు.ఎస్ కార్యక్రమాలకు సంబంధించి జి.ఎస్.డబ్ల్యు.ఎస్ మండల అధికారి సచివాలయాలను తనిఖీ చేయాలని, చేయకపోతే చర్యలు తీసుకుంటామని, ప్రతి వారం మూడు తనిఖీలు చేయాలన్నారు. ఎంపీడీవోలు, తహసిల్దార్లు కూడా గ్రామాలకు వెళ్ళినప్పుడు సచివాలయాలను తనిఖీ చేయాలని, సిటిజన్ రిజిస్టర్ కచ్చితంగా అమలుపరచాలని అలాగే ఈ కేవైసీపై దృష్టి పెట్టాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ పూర్తిగా నమోదయ్యేలా చూడాలన్నారు.

**CHANGE OF NAME**

I, KALLEM NARASIMHA REDDY S/o KALLEM CHANDRA SEKHAR REDDY, R/O Door No. 4-131-D, Muddalapuram, Muddalapuram PO, Kuderu VTC, Anantapur (Dist)-515711, AndhraPradesh, have changed the name of my Minor Son namely **KALLEM MALLIKARJUNA REDDY**, aged 16 years, and He shall hereafter be known as **DHEERAJ REDDY KALLEM.**

పురపాలక సంఘ కార్యాలయము

ఆర్.ఓ.సీ.నెం:1246/2020-ఏ తేది : 01-06-2026, ధర్మవరం

**బహిరంగ వేలము ప్రకటన**

ధర్మవరం పురపాలక సంఘ పరిధిలోని కళాజ్యోతి సర్కిల్ వద్ద నూతనముగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు రూములకు, అలాగే నూతన కూరగాయల మార్కెట్ మరియు కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు రూములకు అనగా గతంలో బహిరంగ వేలము నిర్వహించగా పురపాలక సంఘం వారు ఆశించిన మేరకు హెచ్చు మొత్తము రానందున మిగిలిపోయిన షాపు రూములకు ఈ క్రింద తెలిపిన విధముగా గుడ్‌విల్ / నెలసరి అద్దె పద్దతిపై బాడుగకు ఇచ్చుటకు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణము నందు బహిరంగ వేలం నిర్వహించబడును. వేలం నిర్వహించుటకు/వాయిదా వేయుటకు/ రద్దు పరచుటకు మునిసిపల్ కమిషనరు గారికి పూర్తి అధికారం కలదు.

బహిరంగ వేలం నిర్వహించు షాపు రూముల వివరములు

| వేలం నిర్వహించు తేదీ సమయం | రూముల వివరములు | షాపు రూము నెం | సాల్వెన్సీ మొత్తము (ఒక్కొక్క షాపుకు) | ధరావత్త రూ. (ఒక్కొక్క షాపుకు) |
|---|---|---|---|---|
| కళాజ్యోతి సర్కిల్ నందు గల శ్రీ మాలగుండ్ల పెదయ్య మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ | | | | |
| 10-06-2026 ఉదయం 11.00గం॥లకు | ఫస్ట్ ఫ్లోర్ | రూము నెం. 15 (NB/WS) (నాయి బ్రాహ్మణ /రజక) గుడ్‌విల్ పద్ధతిపై | 2,50,000.00 | 1,50,000.00 |
| | ఫస్ట్ ఫ్లోర్ | రూము నెం. 03A(S.C.) 04A (S.T.) నెలసరి అద్దెపై | 2,50,000.00 | - |
| శ్రీ కేతిరెడ్డి సూర్యప్రతాపరెడ్డి విజిటబుల్ మార్కెట్ మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ | | | | |
| 10-06-2026 ఉదయం 11.00గం॥లకు | ఫస్ట్ ఫ్లోర్ | రూము నెం. 22,23,29,30,31,44 45,46,47,48,49,50,51,52,71,74 83,84,85,86,87,88,89.90,97 98,99,100,101,102 గుడ్‌విల్ పద్ధతిపై వీటిలో రిజర్వు కేటగిరి S.C. - 22,47,52,87,97 S.T. - 44,102 SHG - 30,71,90 WSM. - 45,86 General - 23,29,31,46,48,49 50,51,74,83,84,85,88,89,98 99,100,101 | 2,50,000.00 | 1,00,000.00 (S.C. & S.T. వారికి ధరావత్తు మొత్తం నిబంధనల మేరకు మినహాయించడమైనది |

సం/- **కమిషనర్,** ధర్మవరం పురపాలక సంఘం

04ATP01.qxd:04ATP01.qxd 02/06/26 10:53 PM Page 1



## అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
### - పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జూన్ 1 ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో ఎన్టీఆర్ భరోసా, సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం, జెట్ స్పీడ్‌తో దూసుకుపోతోందన్నారు. సమాజంలో నిర్లక్ష్యానికి గురైన కుటుంబాలకు వెన్నుదన్నుగా ఉండి జీవితం పట్ల ఒక నమ్మకాన్ని కలిగించా లన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.3-4వేలకు పెంచి 3 నెలల పెన్షన్ ఒకే సారి లబ్దిదారులకు అందజే శామన్నారు. ప్రతి నెలా 1వ తేదిన పండుగ వాతావరణంలో పెన్షన్లను పంపిణీ చేస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు.

పెన్షన్ల పంపిణీకి లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుపై వారు చూపిస్తున్న నమ్మకం, విశ్వాసం వారి కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నప్ప టికీ జగన్ అడ్డగోలు వ్యవహారాలు మాత్రం ఆగలేదన్నారు. జరిగిన ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితం చేసినా జగన్‌లో మార్పు లేదన్నారు. మోస పూరిత మాటలు చెప్పి అపద్దాలతో మళ్లీ అధికారంలోకి రావాలని ఆలోచి స్తున్నారు. గొడ్డలి పార్టీకి ప్రజలే బుద్ది చెప్పాలని ఆయన సూచించారు. యువగళం రథసారధి నారాలోకేష్ పాదయాత్ర సందర్భంగా నిరుద్యోగులు పడుతున్న ఇబ్బందులను కళ్లారా చూసి జగన్ అనే మోసకారి జాబ్ క్యాలెం డర్ పేరుతో మోసం చేశారని, యువత మత్తు పదార్థాలకు బానిసవుతున్న విషయాన్ని గుర్తించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం మెగా డిఎస్సీ పైనే చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుది అన్నారు. ప్రజా ప్రతినిధుల ప్రమే యం లేకుండా మెరిట్ ఆధా రంగా దాదాపు 16300 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. విద్యా శాఖ మంత్రి నారాలోకేష్, కాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యను అభ్యసించి ప్రపంచ బ్యాంకులో ఉద్యోగం చేస్తూ రాజకీయాల్లోకి వచ్చిన నారాలోకేష్ విద్యాశాఖ మంత్రిగా ఉండి వేలాది మంది నిరుద్యోగులకు డిఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. జగన్ కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి విగ్రహాల పేరుతో అశాంతిని సృష్టించాలని చూస్తున్నారని, వీటికి ఫుల్‌స్టాప్ పెట్టే విధంగా బాబు పరిపాలన సాగిస్తున్నారన్నారు. జగన్ ప్రజలను ఓటర్లుగా చూస్తూ తన అక్రమ మద్యం, ఇసుక వ్యాపారం ద్వారా డబ్బు సంపాదించుకోవాలన్న ఆలోచనతో రాజకీయాలు చేయాలని చూస్తున్నారని మరోవైపు ప్రజల పట్ల బాధ్యతగా, ఆలోచన విధానం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఇద్దరి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని, మరోసారి జగన్‌మాటలకు ప్రజలు మోసపోతే తెలుగు జాతి మోసపోయి నష్టపోయినట్లే నని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, స్వచ్ఛాంధ్ర మిషన్ రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భాను, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పింఛన్లను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

## ఏ. నారాయణ పురం పంచాయతీ లో పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.
### పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.
### త్వరలోనే కొత్త పింఛన్లు వస్తాయి - అర్హులైన అందరికీ ఇస్తాం.

అనంతపురం రూరల్, జూన్ 01 ప్రభాతవార్త :

ప్రతి నెల 1వ తేదిన ఇంటి వద్దకే వచ్చి 96శాతం మందికి ఒక్కరోజులోనే పింఛన్లు అందిస్తున్న రాష్ట్రం దేశంలో ఏపీ తప్ప మరొకటి లేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సోమవారం అనంతపురం రూరల్ మండలం ఏ నారాయణపురంపంచాయతీలోని స్టాలిన్ నగర్ లలో ఆయన పింఛన్లు పంపిణ చేపట్టారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేశారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద వారితో మాట్లాడి..వారి ఆరోగ్య, కుటుంబ పరిస్థితులను తెలుసుకుంటూ పింఛన్లు అందజేశారు. పింఛన్లు పంపిణీపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేది ఉదయం 7గంటలకు పింఛన్లు పంపిణీని ప్రారంభిస్తే. 9గంటల్లోపే 56శాతం పింఛన్లు పూర్తి చేస్తున్నట్టు తెలిపారు. సాయంత్రానికి 96శాతానికి పైగా పంపిణీ పూర్తవుతుందన్నారు. మిగిలిన వారికి మరుసటి అందజేస్తున్నట్టు తెలిపారు. అదే గత వైసీపీ ప్రభుత్వంలో పింఛన్లు ఎప్పుడు వస్తాయో కూడా తెలిసేది కాదని పింఛన్ల కోసంలబ్ధిదారులుపడిగాపులు కాసేవారన్నారు. మా ప్రభుత్వంలో 1వ తేదిన ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందజేస్తున్నామని.. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే 4వేలకు పింఛన్ని పెంచామన్నారు. అదే జగన్ రెడ్డి వెయ్యి రూపాయలు పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారన్నారు. త్వరలోనే కొత్త పింఛన్లు వస్తాయని. అర్హులైన అందరికీ అం దజేస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి 10లక్షల కోట్ల అప్పులు పెట్టి ఆర్థిక వ్యవస్థ దెబ్బతీసి వెళ్లాడని విమర్శలు చేశారు. దీనిని ముఖ్యమంత్రి చంద్ర బాబు అధికారంలో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిఎన్ని కష్టాలు ఉన్నా1వ తేదిన ఉద్యోగుల జీతాలు, పింఛన్లు అందిజేస్తున్నట్టు చెప్పారు. ఈ ఎంపిడీఓ దివాకర్, నారా యణపురం పంచాయతీ స్పెషల్‌ఆఫీసర్, సురేష్,డిప్యూటీ ఎంపీడీవో శ్రీధర్ రావు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

గుంతకల్లు, జూన్ 1 ప్రభాతవార్త

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పంపిణీ చేశారు. సోమవారం పట్టణంలోని 4వ వార్డు అంబేద్కర్‌నగర్‌లో ఇంటింటికి వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభు త్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతు న్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ అవ్వా, తాతలకు అండగా ఉండాలని 3 వేల పెన్షన్లను ఒకేసారి 4 వేలకు పెంచి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుం దన్నారు. అలాగే వికలాంగులకు 6 వేలు, మంచానికి పరిమితమైన వారికి 15 వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా పెన్షన్లను అందజేస్తున్నా మన్నారు. వార్డు ఇన్‌చార్జ్ రవి తండ్రి మున్సిపాలిటీలో పనిచేస్తూ పదవీవి రమణ పొందిన సందర్భంగా ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మ నూరు నారాయణస్వామి, మండల కన్వీనర్ రామన్నచౌదరి, నాయకులు తలారి మస్తానప్ప, ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, బిఎస్ కృష్ణారెడ్డి, యుగంధర్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

## నాణ్యమైన ఆహారం పదార్థాలు మాత్రమే పంపిణీచేయాలి..ఎమ్మెల్యే

బుక్కరాయసముద్రం జూన్ 1 ప్రభాతవార్త

అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పోషక పదార్థాలు నాణ్యమైన పదార్థాలు మాత్రమే పంపిణీ చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ సంబందిత అధికారులను ఆదేశించారు .సోమవారం బుక్కరాయ సముద్రం పంచాయితీ పరిదిలోని కొట్టాలపల్లి గ్రామంలో లబ్దిదారులకు ఎన్టీఆరన భరోసా పెన్షను పంపిణీచేశారు. ఎమ్మెల్యేతోపాటు ఎంపి అంబికా లక్ష్మినారాయణ పాల్గొని వృద్దులకు, దివాంగులకు, వితంతువులకు పెన్షన్లు పంపిణీచేశారు. అనంతరం వారు మాట్లడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్ని కల ముందు ఇచ్చిన హామీ మేరకు మంత్రి లోకేష్ సారథ్యంలో 1వతేదిన అందిస్తున్న మంచి మనసున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.అనంతరం కొట్టాలపల్లి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ తనిఖిలో భాగంగా పలు రికార్డుల తోపాటు చిన్నారు లకు అందిస్తున్న గుడ్లు, పోషకపదార్థాలు, విద్యాకార్యక్ర మాలు, హాజరు నమోదు,మౌళిక వసతులను నాణ్యతను స్వయంగా పరిశీలించారు. అంగన్ వాడి భవనంలో అవ సరమైన మరమత్తుల పై సంబందిత అదికారులతో చర్చించి త్వరిగ తిన పూర్తిచేస్తా మన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు తహాశీల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీపీ సునీత, సింగిల్ విండో అధ్యక్షులు కేశన్న,పసుపుల శ్రీరామిరెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, టిడిపి అధికార ప్రతినిధి ఓబులపతి తోపాటు పలువురు కూటమి నాయకులు అదికారులు తదితిరులు పాల్గొన్నారు.



పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ,



అంగన్‌వాడి చిన్నారులతో ఎంపి,ఎమ్మెల్యే

## ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలి ..జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్
### భిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిళ్లు పంపిణీ

పుట్టపర్తి(కలెక్టరేట్), జూన్ 1, ప్రభాతవార్త

పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా త్వరితగతిన నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ ఎస్ హాలు నందు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ డిఆర్వో కొండయ్య, ప్రజల నుండి 237 ఫిర్యాదులను స్వీకరిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ, ఫిర్యాదదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అలాగే స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వ హించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ మానవత్వాన్ని చాటుకున్నారు. తమ సమస్య లను విన్నవించు కోవడానికి వచ్చిన ముగ్గురు విభిన్న ప్రతిభావంతుల పరిస్థితిని గమనించి, ఆయన తక్షణమే స్పందించారు. అక్కడికక్కడే సమస్యను పరిష్కరించి, వారికి ట్రై సైకిళ్లను మంజూరు చేసి స్వయంగా అందజేశారు. గంతల పల్లి, కల్లూరుమర్రికి చెం దిన ఎస్. వెంకటేష్, మాల అంజినప్ప , కదిరి నల్లగుట్ట విధి చెందిన డి. శ్రీనివాసులకు యు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా ఏడీ అర్చన, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్



విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిళ్లు ఎంపిక చేస్తున్న దృశ్యం

## జాతీయస్థాయి ఫుట్‌బాల్ జట్టుకు చెట్నేపల్లి యువకుడు ఎంపిక

గుత్తి, జూన్ 1 ప్రభాతవార్త

విజయవాడలో జరగనున్న అండర్-21 జాతీయస్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు రాష్ట్ర జట్టుకు గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని చెట్నేపల్లి ప్రాంతానికి చెందిన గద్దల హేమంత్ ఎంపికయ్యాడు. ఆర్డీటి సంస్థ ఆధ్వర్యం లో శిక్షణ పొందుతున్న ఇతడు గతంలో పలు రాష్ట్ర, జోనల్ స్థాయిలో జరిగిన పోటీలకు ఎంపికై ప్రాతినిథ్యం వహించాడు.

ఈ మేరకు క్రీడాకారుడు ఎంపిక పట్ల స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ధ్రువీకరించింది. ఇతడి ఎంపిక పట్ల గ్రామస్తులు, తోటి క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు.



గద్దల హేమంత్ (ఫైల్‌ఫోటో)

## పుట్టపర్తి నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్
### వైసీపీని వీడి టీడీపీలో చేరిన బొంతలపల్లికి చెందిన 35 కుటుంబాలు
### ఎంపీ పార్థసారథి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టీడీపీలోకి చేరిక

పుట్టపర్తి టౌన్, జూన్ 01, ప్రభాతవార్త

పుట్టపర్తి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. బొంతలపల్లి గ్రామానికి చెందిన 35 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. బొంతలపల్లి సర్పంచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో హిందూపురం ఎంపీ పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిల చేతుల మీదుగా టీడీపీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు, రైతులు, మహిళలు, యువతకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నందున ప్రజలు స్వచ్ఛందంగా టీడీపీ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలనపై ప్రజలు విసిగిపోయారని, అభివృద్ధి మరియు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంపై విశ్వాసం తో ప్రజలు పెద్దఎత్తున టీడీపీ లో చేరుతున్నారని పేర్కొన్నా రు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయా నికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపుని చ్చారు. వైసిపి నుంచి టీడీపీ లోకి చేరి న వారిలో గంగాద్రి, నాగరాజు, రమేష్, రవి, చిరంజీవి, మనో హర్, చందు భాస్కర్, నరసిం హులు, పెద్ద గంగుల లక్ష్మ య్య, లక్ష్మీ నరసమ్మ, చిన్న గంగులప్ప, లక్ష్మీపతి ,లక్ష్మీ నరసమ్మ ,నీలమ్మ ఈశ్వర మ్మ ,సుశీల, వైష్ణవి, లక్ష్మీదేవి, శారద ,రేణుక గంగులమ్మ ,సాయి ,లలిత ,హరి తులసి, మునెప్ప ,శైలజ, నారాయణమ్మ టీడీపీ కండువా కప్పుకొని టీడీపీ లో చేరారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



టిడిపిలోకి చేరిన వారితో ఎంపీ మాజీ మంత్రి

## గ్రామాల అభివృద్ధికి రహదారుల నిర్మాణం ఎంతో కీలకం-ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, జూన్ 01, ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధికి మెరుగైన రహదారి సౌకర్యాలు అత్యంత కీలకమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎనుములపల్లి నుంచి జాతీయ రహదారి వరకు నిర్మించనున్న రోడ్డు పను లకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు ప్రధాన ఆధారమని, మంచి రహదారులు ఉంటే రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు అనేక విధాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంద న్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరా లకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్ర మాలు చేపడుతున్నా మని, ఈ రోడ్డు నిర్మాణం పూ ర్తయితే స్థానిక ప్రజలకు రాక పోకలు మరింత సులభతరం అవుతా యని అన్నారు. ఈ కా ర్యక మంలో స్థానిక ప్రజాప్ర తినిధు లు, కూటమి పార్టీల నాయకు లు బెస్త చలపతి ,ఉమా పతి, సుధాకర్ , భాస్కర్ రెడ్డి, లక్ష్మీ నారాయరెడీ ,రంగారెడ్డి రైతులు గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాజీ మంత్రి

## పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని శ్రీరాములుపేట, సుంకులమ్మపాలెంలో సోమవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3 వేల రూపాయలు ఉన్న పెన్షన్ 4 వేల రూపాయలకు పెంచి ఇచ్చిన మాటకు కట్టుబడి వుందన్నారు. ఆ మొత్తాలతో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు సంతోష ంగా జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభు త్వం కృషి చేస్తోందన్నారు. అనంతరం ఆయన ఆయా ప్రాంతాల్లో సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిష నర్ శివరామకృష్ణ, మాజీ కౌన్సిలర్లు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్య కర్తలు, జె.సి అనుచరులు, అభిమానులు, ప్రజలు, మున్సిపల్, సచివా లయం సిబ్బంది పాల్గొన్నారు.



పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే

## మూడు కుటుంబాల్లో విషాదం.. నలుగురు మృతి
### - బాధిత కుటుంబాలను పరామర్శించిన ఉమామహేశ్వర నాయుడు

కళ్యాణదుర్గం, జూన్ 1 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కంబదూరు మండలంలో ఒకేరోజు చోటుచేసుకున్న వివిధ ప్రమాదాల్లో నలుగురు మృతి చెందడంతో మండల వ్యాప్తంగా విషాద ఛాయలు అలుము కున్నాయి. రాళ్లపల్లి గ్రామానికి చెందిన మురళి, కంబదూరు మండల కేంద్రానికి చెందిన తల్లి-కుమారుడు అనిత, అజయ్, అలాగే తిప్పేపల్లి గ్రామానికి చెందిన చిన్న పలు ప్రమాదాల్లో ఆకస్మికంగా మృతి చెందారు.

ఒకేరోజు నలుగురు ప్రాణాలు కోల్పోవడంతో మూడు కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోయాయి. విషయం తెలుసు కున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి మా ర్చురీకి వెళ్లి మృతుల భౌతిక కాయాలకు పూలమాలలు వేసి నివాళుల ర్పిం చారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిప్పేపల్లి గ్రామానికి చెందిన చిన్న దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ. 5,000, కంబదూరు మండల కేంద్రానికి చెందిన అనిత, అజయ్‌ల దహన సంస్కారాల కోసం రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, ఎంపీపీ భీమే ష్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్యప్ప, నూతిమడుగు ఎంపీటీసీ లింగమూర్తి, తిమ్మగానపల్లి మల్లి, రవి తదితరులు పాల్గొన్నారు.



మార్చురీలో మృతుల భౌతిక కాయాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం

## ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

శ్రీ సత్యసాయి జిల్లా, జూన్ 01, ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో నూతనంగా ఏర్పాటు చేసిన యుఐడిఏఐ ఆధార్ సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు ఘనం గా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ కేంద్రంలో కొత్త ఆధార్ నమోదు, మొబైల్ నంబర్ లింకింగ్, చిరునామా మార్పు, బయోమెట్రిక్ అప్‌డేట్‌లు వంటి అన్ని రకాల సేవలు వేగవంతంగా, పారదర్శ కంగా లభిస్తాయన్నారు. విజయవాడ, వైజాగ్ వంటి నగరాల్లో ఉండే అత్యాధునిక డిజిటల్ సేవలు ఇకపై పుట్టపర్తిలోనే లభిస్తాయి అన్నారు. దీనివల్ల స్థానిక ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు గ్రామీణ ప్రాంతాల వారు ఆధార్ సేవల కోసం ఇతర నగరాలకు వెళ్లాల్సిన అవసరం ఉండద న్నారు. ఆధార్ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో కృషి చేసిన యు ఐ డి ఏ ఐ అధికారులు, బీఎల్ఎస్ ఇంటర్నేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ బృందా న్ని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లా డుతూ, శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలు అందరూ ఈ కేంద్రం ద్వారా తమ ఆధార్ వివరాలను నవీకరించుకుంటూ, ఈ సేవలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ సువర్ణ, తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి,ఆధార్ కేంద్రం సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు



రిబ్బన్ కట్ చేసి ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

## అధ్యాత్మికంగా, పర్యాటకంగా పెన్నహోబిళ క్షేత్రం అభివృద్ధికి చర్యలు
### - దేవాదాయ ధర్మాదాయశాఖ రాష్ట్ర కమీషనర్ కె.రామచంద్రమోహన్ - లక్ష్మినరసింహస్వామి ఆలయ సందర్శన, అభివృద్ధి పనులపై పరిశీలన - ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సూచనల మేరకు కొనసాగిన పర్యటన

ఉరవకొండ, జూన్ 1 ప్రభాతవార్త

లక్ష్మినరసింహస్వామి కొలువై ఉన్న ఎంతో ప్రసిద్ధి చెందిన పెన్నహోబిళ క్షేత్రాన్ని అటు ఆధ్యాత్మికంగా ఇటు పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈ మేరకు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పలు సూచనలు చేశారని దేవాదాయ ధర్మాదాయశాఖ రాష్ట్ర కమీషనర్ కె.రామచంద్రమోహన్ తెలిపారు. సోమవారం మధ్యాన్నం ఆయన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో పర్యటించారు. కమీషనర్ ఆలయానికి చేరుకోగానే ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ అర్చకులతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. తొలుత లక్ష్మినరసింహస్వామి వారికి దర్శించుకున్న కమీషనర్ ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించగా ఆయనకు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలను అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం కమీషనర్ కె.రామ చంద్రమోహన్ దేవాదాయశాఖ కర్నూల్ డిప్యూటీ కమీషనర్ ఎం.రామా ంజినేయులు, జిల్లా దేవాదాయశాఖ అధికారి గంజి మల్లికార్జున ప్రసాద్ తదితరులతో కలిసి ఆలయ పరిసరాలు, అభివృద్ధి పనులు, భక్తులకు కల్పి స్తున్న సౌకర్యాలను పరిశీలించి తన వెంట ఉన్న దేవాదాయశాఖ ఇంజనీర్లకు పలు సూచనలు చేశారు. ఆలయ నాలుగు రాజగోపురాల పునః నిర్మాణం, ప్రకారము, సాలహారం, భక్తుల సౌకర్యార్థ ం నీటి వసతి కొరకు ఓవర్‌హెడ్ ట్యాంకులు, వసతి గదులు, మరుగుదొడ్ల తదితరాల నిర్మాణాలు చేపట్టడం కోసం నిషితంగా ఆయా అంశాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆలయానికి వచ్చే భక్తులు అత్యంత సౌకర్యవం తంగా, సంతృ ప్తికరంగా స్వామివారి దర్శనం కల్పించాల్సిన బాధ్యత మనపైనే ఉందని అం దుకు తగ్గటు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో దేవాదా యశాఖ సిబ్బంది, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.



కె.రామచంద్రమోహన్‌కు పూర్ణకుంభ స్వాగతం పలుకుతున్న దృశ్యం



అధికారులకు సూచనలు ఇస్తున్న కమీషనర్ రామచంద్రమోహన్



లక్ష్మినరసింహస్వామిను కుటుంబ సమేతంగా దర్శించుకొంటున్న కమీషనర్ రామచంద్రమోహన్



శ్రీవారి చిత్రపటంతో కమీషనర్ రామచంద్రమోహన్‌ను సత్కరిస్తున్న ఈవో, ఛైర్మెన్